క్లుప్తంగా

పోర్ట్‌ఫోలియో జడ్జికి ఆహ్వానం

ఖమ్మం లీగల్: హైదరాబాద్‌లో ఖమ్మం పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ మాధవిదేవిని ఆదివారం ఆదివారం బార్ అసోసియేషన్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బార్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, బార్ ఆధ్వర్యాన నిర్వహించే డైమండ్ జూబ్లీ ఉత్స వాలకు ఆహ్వానించారు. ఖమ్మం, డిస్ట్రిక్ట్ బార్ ప్రెసిడెంట్ తొండపు వెంకటేశ్వరరావు, జాయిం ట్ సెక్రటరీ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ఆందోళన

ఖమ్మంమయూరిసెంటర్: వ్యవసాయ కార్మికు లకు మహాలక్ష్మి, ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని, పింఛన్లు రూ.4వేలకు పెం చాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన కలెక్టరేట్ ఎదుట నేడు(సోమవారం) ఆందోళన చేస్తున్నట్లు సం ఘ అధ్యక్ష, కార్యదర్శులు తాటి వెంకటేశ్వర రావు, సిద్దినేని కర్ణకుమార్ తెలిపారు.

దివ్యాంగుల కేంద్రానికి నిత్యావసరాలు

ఖమ్మంగాంధీచౌక్: వాసవీ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక శాంతినికేతన్ మానసిక దివ్యాంగుల కేంద్రానికి వాసవీ క్లబ్ ఖమ్మం నగర అధ్యక్షుడు పసుమర్తి రామ్మో హన్‌రావు ఆధ్వర్యాన నిత్యావసరాలతో పాటు అన్నదానం, పండ్లు, బిస్కెట్లు తదితరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వ రరావు, ప్రతినిధులు గుంటుపల్లి దివాకర్ గుప్తా, కొత్తూరు రమేష్, వెచ్చా కృష్ణమోహన్, పసుమర్తి శ్రీనివాసరావు, కేంద్రం నిర్వాహకు లు పిల్లుట్ల మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్య శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్, సాయిరాం హాస్పిటల్స్ సంయుక్తం గా స్థానిక వర్తక సంఘం భవనంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 423 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్ర మంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్య క్షుడు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు జీ.వై.నరేష్, ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ జంగాల సునీల్‌కుమార్, డాక్టర్ స్వాతి, శ్రీధర్, పాల్గొనగా.. వైద్యులు బాధితులకు కీర్తికరెడ్డి, విజయేశ్, త్రిశూల్‌రెడ్డి, వెంకటేష్, వున్న, చంగాణి రాకుష్ తదితరులు వైద్య సేవలు అందించారు.



హర్కారా బావి సెంటర్‌లో డ్రెయినేజీ పొంగి రోడ్డుపై ప్రవహిస్తున్న వరద



ప్రధాన రహదారిపై ఇలా..

చినుకు చింత..

డ్రెయిన్లు పొంగి జలమయమవుతున్న త్రీటౌన్

- మాస్టర్ డ్రెయిన్లు లేక అవస్థలు
- రహదార్లు, ఇళ్లల్లోకి చేరుతున్న వరద
- హర్కారా బావి నుంచి పీఎస్ఆర్ రోడ్డు వరకు ఇదే దుస్థితి
- ఇబ్బంది పడుతున్న ప్రజలు

ఖమ్మంగాంధీచౌక్: చిన్న వర్షం పడితే చాలు నగరం లోని త్రీటౌన్ హర్కారా బావి సెంటర్ నుంచి పొట్టి శ్రీరాములు రోడ్డు ప్రాంతమంతా జలమయమవు తోంది. మాస్టర్ డ్రెయిన్ల లేకపోవడంతో డ్రెయిన్లు పొంగి రోడ్ల పైకి, ఇళ్లల్లోకి వరద నీరు చేరుతుంది. పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న త్రీటౌన్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదు. సమగ్ర అభివృద్ధి ప్రణాళిక లేకపోవడంతోస్థానికులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

తప్పని తిప్పలు..

వర్షం కురిస్తే చాలు ఈ రహదారిలో వెళ్లడం ప్రజలకు ఇబ్బందికరంగా ఉండగా.. ఇక ఈ ప్రాం తంలో నివసించే వారు, వ్యాపార దుకాణాల వారు పడరాని పాట్లు పడుతున్నారు. రెండు, మూడు రోజులు వరకు డ్రెయిన్ల నుంచి పొంగిన మురుగు తో సమస్య మరింత జటిలమవుతుంది. దుర్వాసన భరించలేక దోమలు, ఈగల బెడదతో అనారోగ్య పాలవుతున్నారు. అంతేకాక ఇక మార్గంలో వెళ్లే వారు మురుగులో వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దీనికి తోడు కొద్ది రోజుల క్రితం పొట్టి శ్రీరాములు రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు, ఇళ్ల వారు రహ దారి అభివృద్ధి పేరిట ఉన్న డ్రెయిన్లు తొలగిం చారు. దీంతో సమస్య మరింత ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. వర్షం, వృథా నీటి ప్రవాహాన్ని పరిగణలోకి తీసుకొని మాస్టర్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేస్తున్నారు.

మాస్టర్ డ్రెయిన్లు లేకనే..

నగరంలోని ఖిలా, పాత మున్సిపాలిటీ కార్యా లయం, కస్బా బజార్, స్టేషన్ రోడ్డు, కమాన్ బజార్ ప్రాంతాల నుంచి వస్తున్న వృథా నీరు, వర్షపు నీరు డ్రెయిన్ల ద్వారా రైల్వే ట్రాక్ గుండా త్రీటౌన్ సుందర్ టాకీస్, రాజీవ్ గాం ధీ విగ్రహం ప్రాంతాల మీదుగా హర్కా రాబావి సెంటర్, పొట్టి శ్రీరాములు రోడ్డు ప్రాంతానికి చేరుతుంటుంది. అంతేగాక గాం ధీచౌక్ ఆంధ్రాబ్యాంక్, గోల్డ్ కాంప్లెక్స్ ప్రాం తాల నుంచి వృథా నీరు, వర్షపు నీరు కూడా హర్కారాబావి సెంటర్, పొట్టి శ్రీరాములు రోడ్డు ప్రాంతాలకు చేరుతుంటుంది. అయితే ఈ నీటి ప్రవాహానికి తగిన విధంగా డ్రెయి నేజీ వ్యవస్థ లేకపోవడంతో ఏ చిన్న వర్షం పడినా వరద నీరంతా రోడ్లు, ఇళ్లల్లోకి చేరి ఇబ్బంది పడాల్సి వస్తోంది.

అవస్థలు గుర్తించాలి



ఏ చిన్న వర్షం పడినా ఎగువ నుంచి వర్షపు నీరు హర్కారా బావి సెంటర్ నుంచి పొట్టి శ్రీరాములు రోడ్డు, డాబాల బజార్ ప్రాంతాలను కమ్మేస్తుం ది. దీంతో రహదార్లపై, ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నాం. ఇప్పటికైనా పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం సమస్య మూలాన్ని గుర్తించి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

– గుడిచుట్టు మధు, హర్కారాబావి సెంటర్

కంపు భరించలేకపోతున్నాం..



వర్షం, వృథా నీటికి అనుగుణం గా మాస్టర్ డ్రెయిన్ల నిర్మాణాలు లేక నగరంలో ఏ చిన్న వర్షం కురిసినా వరదంతా రోడ్లు, ఇళ్ల లోకి చేరుతుంది. ఇంతో స్థానికు లతో పాటు వ్యాపార దుకాణాల వారు అవస్థలు పడక తప్పటం లేదు. మురుగుకంపుతో పాటు దోమ లు, ఈగలతో అనారోగ్యాల పాలవుతున్నాం. ఇప్ప టికైనా సమస్యను గుర్తించి త్వరగా పరిష్కరించాలి.

– జంగిలి రమణ, త్రీటౌన్ ప్రాంతం

రోడ్డు విస్తరణపై సందిగ్ధం..

- రైల్వేస్టేషన్ రోడ్డులో ఓ పక్క కూల్చివేతలు.. మరో పక్క నిలిపివేత
- పీఎస్ఆర్ రోడ్డులో డ్రెయినేజీలపై మెట్లను కూల్చివేసిన యజమానులు



రైల్వే స్టేషన్ రోడ్డులో తొలగించిన భవనాలు



పీఎస్ఆర్ రోడ్డులో డ్రెయినేజీలపై మెట్ల తొలగింపు

ఖమ్మంమయూరిసెంటర్: నగరాన్ని మరింత అభి వృద్ధి పథంలో నడిపేందుకు తెలంగాణ ప్రభుత్వ యంత్రాంగం అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతోంది. ఈనేపథ్యాన ట్రాఫిక్ రద్దీ, అభివృ ద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎన్నో దశాబ్దాలుగా ఉన్న ఇరుకుగా పలు రోడ్లను విస్తరించేందుకు ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు చర్యలు చేపట్టారు. నగరంలోని రిక్కాబజార్, చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు, పీఎస్ఆర్ రోడ్డు, ఆర్టీఏ కార్యాలయ రోడ్లను విస్తరించేందుకు పను లను ప్రారంభించగా.. వీటిలో కొన్ని రోడ్లు వెడల్పు చేయకుండానే పనులు నిలిచిపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఒక పక్కనే తొలగింపు..

ఎన్నో దశాబ్దాల నుంచి రైల్వే స్టేషన్ రోడ్డు వెడ ల్పునకు ప్రతిపాదనలు చేసినా కార్యరూపం దాల్చలేదు. కాని ఈసారి అందరి సమన్వయం తో మార్కింగ్ చేయగా.. పాత మున్సిపాలిటీ నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో ఎడమ వైపు ప్రభుత్వ, కేఎంసీ భవనాలను తొలగించడంతో పాటు స్వచ్ఛందంగా పలు మార్కింగ్ భవ నాలను తొలగించారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. కుడి వైపు ఉన్న భవనాలను మాత్రం మార్కింగ్ చేసినా పలు కారణాలతో తొలగింపు పనులు నిలిచిపోయినట్లు అధికారులు వెల్లడిం చారు. రెండు వైపు కూడా భవనాలను తొలగించి రోడ్డు వేస్తే తమ భవనాలకు మరమ్మతులు పూర్తి చేసుకుంటామని యజమానులు కోరుతున్నారు. రెండు నెలలు దాటినా ఇంకా పనులు పూర్తి కాక పోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎవరికివారే..

మార్కెట్ ఆధునీకరణతో గాంధీచౌక్, పీఎస్ఆర్ రోడ్డుపై మరింత రద్దీ పెరుగుతుందనే అంచనాతో అధికారులు పీఎస్ఆర్ రోడ్డును విస్తరించేందుకు చర్యలు చేపట్టారు. ఎన్నో ఏళ్లుగా ఇరుకుగా ఉండ డంతో ఆ రోడ్డు విస్తరణకు కేఎంసీ అధికారులు గత నెలలో మార్కింగ్ చేశారు. దీంతో సంబంధిత భవన యజమానులు రోడ్డు విస్తరించవద్దంటూ మేయర్‌కు, అధికారులకు వినతిపత్రాలు అందజే శారు. ఇక డ్రెయినేజీలపై కట్టిన మెట్లు, స్లోప్‌లను తామే తొలగించుకుంటామని చెప్పి తొలగించడం తో ఆదిలోనే ఆదిలోనే పనులు నిలిచిపోయాయి.

రోడ్లు వెడల్పు చేస్తున్నాం..



నగరంలో ప్రతిపాదించిన రోడ్లను వెడల్పు చేసేందుకు ఇప్పటికే అవసరమైన చర్యలు చేపట్టాం. రైల్వే స్టేషన్ రోడ్డులో ఒక పక్క మార్కింగ్ పెట్టిన వరకు నిర్మాణాలను తొలగించాం. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నాం. త్వరలోనే రెండో వైపు కూడా తొల గింపు పనులు ప్రారంభమవుతాయి. పీఎస్ఆర్ రోడ్డులో అవసరమైన మేర రోడ్డును విస్తరిస్తాం.

– పునుకొల్లు నీరజ, మేయర్

నిమజ్జనం సంపూర్ణం..

ఖమ్మంగాంధీచౌక్: మున్నేరులో నిర్వహించిన గణనాథుల నిమజ్జన కార్యక్రమం ఆదివారం ఉదయం 7 గంటల సమయానికి ముగిసింది. శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం నిర్విరామంగా సాగింది. దాదాపు వెయ్యికి పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు, ప్రకాశ్‌నగ ర్, ఖమ్మం రూరల్ మండలం పరిధిలోని నాయుడు పేట, తీర్దాలతో పాటు మున్నేరు పరీవాహక ప్రాం తాల్లో మరికొన్ని చోట్ల నిమజ్జనాలు చేశారు. కాల్వొడ్డు మున్నేరులో 600లకు పైగా, ప్రకాష్‌నగర్ వద్ద మున్నేరులో 350, నాయుడుపేట వద్ద మున్నే రులో 200లకు పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆదివారం రాత్రి చంద్రగ్రహణం నేపథ్యాన జిల్లాలో ఎక్కడికక్కడ శనివారం నాటికే గణనాథుని నిమజ్జనలు జరిగాయి. కాగా, వినాయక విగ్రహాల నిర్మాణంలో వినియోగించిన ఐరన్ ఫ్రేమ్‌లు, ఇతర పరికరాల కోసం ఆదివారం కొందరు మున్నేరులో పడరాని పాట్లు పడ్డారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, అగ్నిమాపక, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖలు సమన్వయంతో నిమ జ్జనాలు సజావుగా సాగాయి.

ఏఆర్ పోలీసుల ఆధ్వర్యాన..



నిమజ్జన వేడుకలో పాల్గొన్న సీపీ సునీల్‌దత్

ఖమ్మంక్రైం: శనివారం జరిగిన నిమజ్జన బందోబ స్తులో ఏఆర్ పోలీసులు నిమగ్నమవడంతో ఆదివారం ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లోని వినాయక విగ్ర హాన్ని ఆదివారం ప్రకాశ్‌నగర్‌లోని మున్నేరులో నిమజ్జనం చేశారు. సీపీ సునీల్‌దత్ పూజలు నిర్వ హించాక సిబ్బందిని అభినందించారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో దయాకర్‌రెడ్డి

నేలకొండపల్లి: మండలంలోని రాయగూడెంలో శనివారం కొర్లకుంట్ల నాగేశ్వరరావు ఆధ్వర్యాన బీఆర్ఎస్ నుంచి 50 కుటుంబాలు వారు కాం గ్రెస్‌లో చేరారు. వీరికి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరినట్లు దయాకర్‌రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు వెనికె జానకిరామయ్య, కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు, కుక్కల హనుమంతరావు, లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, నాగ రాజు, రమేష్, సైదులు, ప్రసాద్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

ఖమ్మంఅర్బన్: నగరంలోని 59వ డివిజన్ దాన వాయిగూడెంకు చెందిన గుడిమళ్ల చక్రధర్ ఇటీ వల మృతిచెందాడు. మంత్రి పొంగులేటి క్యాం పు కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి సూచ నల మేరకు డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లా కృష్ణ ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజే శారు. ఈ కార్యక్రమంలో చల్లా కృష్ణ, బృందం సభ్యులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్‌ను విస్తరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: జిల్లాలోని ప్రతీ గ్రామంలో మహిళా కాంగ్రెస్‌ను బలంగా విస్త రించాల్సిన అవసరం ఉందని మహిళా కాంగ్రె స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.శైలజారెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య అధ్యక్ష తన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లా డారు. మహిళల హక్కులు, సమాజంలో వారి పాత్ర, కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి చేరేం దుకు మహిళా కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ రామాదేవి, సెక్రటరీ పావని తదితరులు పాల్గొన్నారు.

ఖురాన్ పఠనం తప్పనిసరి..

ఖమ్మం మామిళ్లగూడెం: పవిత్ర గ్రంథం ఖురాన్ పఠనం తప్పనిసరి అని, ప్రతీ ముస్లిం కుటుంబం పవిత్ర గ్రంథం ఖురాన్‌ను ప్రేమిం చాలని, అల్లా చూపిన మార్గంలో పయనిస్తూ తల్లిదండ్రులకు సేవలు చేయాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు హజ్రత్ మౌలానా మహమ్మద్ అర్షద్ అలీ ఖాస్మి అన్నారు. నగరం లోని నూతన మస్జిద్ ఎ అబ్బాస్‌లో జరిగిన మస్జిద్ ప్రారంభోత్సవం, ఇస్లాం ధార్మిక అం శంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆత ర్వాత పండితుడితో పాటు ముఫ్తీ అబ్దుల్ రవూ ఫ్ ఖాన్ ఖాస్మి, మస్జిద్ నిర్మాణ నిర్వాహకులు సయ్యద్ షఫీ, ఘనిలను సత్కరించారు. ఆర్పీ వీ ఆల్ ఇండియా ముస్లిం మైనారిటీ సంస్థ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాధిక్‌అలీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ నజీరుద్దీన్, యాసీన్, అల్లాబక్ష్ నూరుల్ హక్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

యూరియా కోసం ఆందోళన వద్దు



కూపన్లు పంపిణీ చేస్తున్న అధికారులు

నేలకొండపల్లి: రైతులు యూరియా కోసం ఆం దోళన చెందాల్సిన అవసరం లేదని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకుడు ఎం.సతీష్ అన్నారు. మండలంలోని నాచేపల్లి, నేలకొండపల్లి, రాజేశ్వరపురం, రాజారాంపేట ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియాను ఆదివారం ఆయన పరిశీలిం చి మాట్లాడారు. ప్రస్తుతం పాలేరు డివిజన్‌లో 17 సొసైటీలు ఉండగా.. యూరియాను సకాలంలో అందించాలనే ఉద్దేశంతో కొత్తగా 34 ప్రత్యేక కేంద్రా లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం 100 టన్నుల యూరియాను 19 కేంద్రాల ద్వారా పం పిణీ చేశామన్నారు. నేడు(సోమవారం) మరో 240 మెట్రిక్ టన్నుల యూరియా ను 37 కేంద్రాలలో పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాగా, నానో యూరియా పిచికారీతో ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయని వివరించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసిం హారావు, మండల వ్యవసాయాధికారి ఎం.రాధ, ఏఈఓ అవినాష్, సొసైటీ సీఈఓ ఖమ్మం వెంకటే శ్వర్లు, కనపర్తి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత హస్తకళా ప్రదర్శన



ఎగ్జిబిషన్‌లో చీరలను పరిశీలిస్తున్న మహిళలు

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హస్తకళ ప్రదర్శన కళాసిల్క్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పం దన లభిస్తోంది. వివిధ రాష్ట్రాల చేనేత హస్తక ళాకారులు అద్భుత అల్లికలతో తయారైన సిల్క్, కాటన్, వస్త్రాలు ఆకట్టుకుంటున్నాయి. తెలం గాణలోని గద్వాల, నారాయణపేట, పోచంపల్లి, ఏపీలోని ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరి, కలం కారి, ఉప్పాడ, అస్సాంలోని మూగ, ఎరిశిల్కస్, బిహార్‌లోని బాగల్పూర్ సిల్క్, గుజరాత్‌లోని బాం దనీ, కచ్చ ఎంబ్రాయిడరీ డ్రెస్, శారీస్, జమ్మూక శ్మీర్‌లోని ఎంబ్రాయిడరీ శారీలు, డ్రెస్ మెటీ రియల్స్, పాస్మిక్ శాల్, కర్ణాటకలోని క్రెస్, ప్రింటెడ్ శారీస్, మధ్యప్రదేశ్‌లోని చందేరి మహేశ్వరి, రాజస్తాన్‌లోని కోట, బందానీ, బ్లాక్ ప్రింట్, సం గ్నరి ప్రింట్, ఉత్తరప్రదేశ్‌లోని పాటు, హర్యానా బెడ్ కవర్స్, కుషన్ కవర్స్, లక్నోకి చెందిన కుర్టిస్ డోర్ కర్టెన్స్, తదితర రాష్ట్రాల హ్యాండీక్రాఫ్టన్, న్యూట్రిషన్ ఫుడ్ విక్రయిస్తున్నామని నిర్వాహకులు వినోద్ జైన్ తెలిపారు.

వ్యవసాయ కార్పొరేటీకరణకు కేంద్రం కుట్ర



సమావేశంలో మాట్లాడుతున్న గోవిందరావు

ఖమ్మం మామిళ్లగూడెం: వ్యవసాయ కార్పొరేటీకర ణకు ప్రధాని మోదీ సర్కార్ కుట్ర చేస్తుందని తెలం గాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కొండపర్తి గోవిందరావు ఆరోపించారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు అంతర్జాతీయంగా అమెరికా ఆంక్షలకు మోదీ తలొగ్గారన్నారు. ఆదివారం ఖమ్మం గిరిప్ర సాద్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే వ్యవసాయ రంగ సబ్సిడీ లను రద్దు చేసిందని, ఇప్పుడు గతంలో ఉన్న 11 శాతం పన్నును పూర్తిగా రద్దు చేయడం సరికాదని, దీనిపై ఖమ్మంలో ఈనెల 10న ఖమ్మం రామన ర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమా వేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు దొండపాటి రమేష్, నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, ఏపూరి రవీంద్ర బాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పావులూరి మల్లికార్జున్, వెంకటనర్సయ్య, పుచ్చకాయల సుధా కర్, మార్గం శ్రీనివాస్, దొబ్బల మహేష్ తదితరు లు పాల్గొన్నారు.

లంబాడీలను ఎస్టీలు కాదనడం సరికాదు

ఖమ్మం మామిళ్లగూడెం: లంబాడీలు ఎస్టీలు కాదని చెప్పడం సరైందికాదని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ ఈరునాయక్ అన్నారు. సుప్రీంకోర్టులో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తీసేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసు లు అందించిన విషయమై ఆదివారం ఆదివారం ఖమ్మం జెడ్పీ కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే చలామణీ అవుతున్నారని, ఎస్టీలు కాదని కించపరచొద్దని, రెండు వర్గాల మధ్య సమన్వయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బానోత్ కిషన్, సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్యా భిక్షపతి, డాక్టర్ రాజ్‌కుమార్, రవి రాథోడ్, మంగ్య, జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి, తారా దేవి,సోమ్లా, వెంక ట్రావు, శోభన్, భద్రు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పోరాట నిప్పు కణిక నారాయణరెడ్డి



మాట్లాడుతున్న బాగం హేమంతరావు

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణలో పోరాట అగ్గి రగిల్చిన వారిలో సుప్రసిద్ధ కమ్యూనిస్టు రావి నారాయణరెడ్డి ఒకరని, ఆయన పోరాట నిప్పు కణిక అని సీపీఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కొనియాడారు. రావి నారాయణరెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో ఆదివారం రావి చిత్ర పటానికి పూలమాలలు వేసి సీపీఐ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్య దర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ నిజాం నిరంకుశ నియంతృత్వ పరిపాలనలో ప్రజలను చైతన్యప రిచిన ఘనుడు, సాయుధ పోరాటంలో పాల్గొన్న వారికి పింఛన్లు ఇప్పించారనిఅని ఆయన సేవ లను కొనియడారు. వంద సంవత్సరాల కమ్యూ నిస్టు పార్టీ పోరాట చరిత్రను మననం చేసుకుం టూ భవిష్యత్తు పోరాట కార్యాచరణను రూపొం దించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్‌కె.జాని మియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్య వర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృ ష్ణ, మిడికంటి వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సాంబశివరెడ్డిలతో పాటు శశిధ ర్, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, శ్రావణ్, తదిత రులు పాల్గొన్నారు.

నియామకం

నేలకొండపల్లి: మండల ట్రాలీ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా పసుపులేటి వెంకటచలమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షుడిగా వెన్నపూసల సీతారాములు, అధ్యక్షుడిగా పీ.వీ.చలమయ్య, ఉపాధ్యక్షుడిగా సీహెచ్.గోపి, ప్రధాన కార్యదర్శిగా జాలా సాయి, కార్యదర్శిగా మాలోత్ శివ, కోశాధికారిగా మామిడి ఉపేందర్, ప్రచార కార్యదర్శిగా జాలారి, కార్యవర్గ సభ్యులుగా వెంకన్న, మామిడి లవన్ సైదులు, నాగరాజు, రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ సమావే శంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

సన్మానం..

ఖమ్మం సహకారనగర్: ఓపెన్ స్కూల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు బదిలీపై వెళ్లడంతో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఓపెన్ స్కూల్స్ సెంటర్ల కో ఆర్డినేటర్లు నగ రంలోని రిక్కాబజార్ పాఠశాలలో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో డీఈసీబీ సెక్రటరీ కనపర్తి వెంకటేశ్వర్లు, మాజీ డీసీఈబీ సెక్రటరీ నారాయణ, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ మంగప తిరావు, ఎంఈఓలు, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో అవకతవకలు

ఖమ్మం సహకారనగర్: జిల్లాలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ఎంపికలో అవ కతవకలు జరిగాయని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు షేక్.రంజాన్, పారు పల్లి నాగేశ్వరరావులు ఆరోపించారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో వారు మాట్లాడారు. వైరా, కల్లూరు, సింగరేణి, వేంసూరు, ఖమ్మం అర్బన్, కామేపల్లి మండలాల్లో ఎంపిక ప్రక్రియ సరిగా జరగలేదన్నారు. సంఘాలతో సమన్వయ సమా వేశం నిర్వహించకుండా, కనీసం ఉపాధ్యాయ సం ఘాలను కార్యక్రమానికి ఆహ్వానించకుండా, దర ఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించకుండా లోపభూయిష్టంగా జరిగిందన్నారు. కనీసం పాఠ శాలల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల, మోడల్ స్కూల్స్, ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యా యులను గుర్తించకపోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో నాయకులు బుర్రి వెంకన్న, షమీ, వల్లంకొండ రాంబాబు, బానోత్ రాందాస్, ధర్మ సోత్ నాగేశ్వరరావు, సురేష్, నరసయ్య, రామా రావు, వలీ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్ఆర్‌బీజీఎన్ఆర్'ను యూనివర్సిటీగా ప్రకటించాలి



నారాయణరావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న తిరుమలరావు, తదితరులు

ఖమ్మం సహకారనగర్: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఖమ్మంలో ప్రభుత్వ యూనివర్సిటీని వెంటనే ప్రకటించాలని ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్టు, ఎస్ఆర్‌బీ జీఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం అధ్య క్షుడు నల్లమోతు తిరుమలరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆ డిగ్రీ కళాశాల భూమి దాత గెంటేల నారాయణరావు వర్ధంతిలో భాగంగా కళాశాల ప్రాంగణంలోని ఆయన విగ్రహానికి నివాళులర్పిం చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వస తులు ఉన్న ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాలను యూనివర్సిటీగా ప్రకటించి, ఉమ్మడి జిల్లాలోని డిగ్రీ కళాశాలలు దీనికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థులు వేగినాటి లక్ష్మయ్య, దగ్గుల మాధవరెడ్డి, ఎస్.మణిభూషనాచారి, పూడుగు వెంకటేశ్వరరావు, వీరభద్రం, నాళ్ల భానుచందర్, పి.కృష్ణారెడ్డి, బోగ గిరి,వి.సైదేశ్వరరావు తదితరు లు పాల్గొన్నారు.

ఆలయాల మూసివేత సంపూర్ణం..



ఖమ్మంగాంధీచౌక్: ట్రంక్ రోడ్డు శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి ఆలయం గేటుకు తాళం వేస్తున్న అర్చకులు



ఖమ్మంఅర్బన్: బాలగణపతి ఆలయ తలుపులు మూసివేస్తున్న అర్చకుడు

సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యాన ఆదివారం ఉదయం నుంచే ఆలయా లను అర్చకులు మూసివేశారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున ఆలయ సంప్రోక్షణ చేశాక.. నిత్య పూజలు, సేవ లు యథాతథంగా కొనసాగుతాయని ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్